క్లుప్తంగా

పరిశుభ్రతకు ప్రాధాన్యం



మాచర్ల: పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళలకు భద్రత కల్పించటంలో సచివాలయ అడ్మిన్లు, మహిళా పోలీసులు కీలక పాత్ర పోషించాలని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు అన్నారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ మాచర్ల కార్యక్రమంలో భాగంగా శుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు సచివాలయ అడ్మిన్లు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



మాచర్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలో నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్ పరీక్షలకు సిద్ధమవుతున్న 60 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను హైదరాబాద్‌కు చెందిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రాజెక్టు రీజినల్ డైరెక్టర్ టి.బాస్కర్‌బాబు శనివారం అందించారు. గతేడాది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన షేక్ సమీర, జి.ప్రవళికకు రూ. 5 వేలు, 6 నుంచి 9 తరగతిలో ప్రథమ, ద్వితీయ ఫలితాలు పొందిన విద్యార్థులకు రూ.4వేలు స్కాలర్‌షిప్‌గా అందించారు. దీనిపై బాలికల పాఠశాల హెచ్‌ఎం షేక్ సకీనా చాంద్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ ఎస్ హెచ్‌ఎం ఎం.రామారావు, ఉపాధ్యాయులు డేవిడ్ విల్సన్, షేక్ ఆయేషా, శిక్షకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయం మూసివేత



దుర్గి: పల్నాడులో ప్రసిద్ధిగాంచిన శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం తలుపులు చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 4గంటల నుంచి మూసివేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ గ్రహణానంతరం ఆదివారం ఉదయం 5గంటలకు ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, గ్రహణ శాంతి, అభిషేకం, అమ్మవారికి జరిపి, 7గంటలకు భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతివ్వనున్నట్లు తెలిపారు.

త్రోబాల్ జిల్లా జట్టుకు ఏపీ గిరిజన పాఠశాల విద్యార్థి



రెంటచింతల: స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతన్న రవి నాయక్ బాలుర త్రోబాల్ అండర్-17 జిల్లా జట్టుకు ఎంపికై నట్లు స్కూల్ ప్రిన్సిపల్ ఎస్.మోహన్ తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపట్ల మండలం పేరలీ జెడ్పీ హైస్కూల్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలికల అండర్-17 త్రోబాల్ జిల్లా జట్ల ఎంపిక జరిగిందన్నారు. ఎంపికైన రవినాయక్‌ను, వ్యాయమా ఉపాధ్యాయుడు షేక్ సుభానీని ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచిత మెగా వైద్యశిబిరం



వినుకొండ(నూజెండ్ల) : రోటరీ క్లబ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో కాటూరి మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్ వారిచే శనివారం పట్టణంలోని గోగినేని కల్యాణమండపం నందు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో షుగర్, హిమోగ్లోబిన్, కొలెస్ట్రాల్, మూత్రపిండాలు, లివర్, గుండె పరీక్షలకు సంబంధించి 600మందికి పైగా వైద్యసేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 20మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ క్యాంప్‌కు సహకరించిన దాతలను, కాటూరు వైద్యబృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, డాక్టర్ సాంబశివరావు, క్లబ్ సభ్యులు సీహెచ్. కోటేశ్వరరావు, జి.గురునాథం, షేక్ రసూల్, ఆలా శ్రీనివాసరావు, బాజీ, శ్రీనివాసరావు, గిరిబాబు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మా బడి అపురూపం



ఆటలకు అనువుగా చదును చేసిన మైదానం



పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

కారెంపూడి: మన బడి నాడు- నేడు అభివృద్ధి పనులతో ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. మొదటి దశలో తరగతి గదుల్లో బల్లలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లను ప్రభుత్వం ఆధునీకరించింది. విజ్ఞానదాయకంగా మంచి రంగులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. ప్రార్థన స్థలంలో టైల్స్ వేసి, మినరల్ వాటర్ ప్లాంటు సహా.. ఇతర అన్ని సౌకర్యాలను కల్పించారు. అప్పట్లో రూ.26 లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయి. ఇప్పుడు రెండో విడతలో మరో రూ.44 లక్షలతో అదనపు తరగతి గదుల భవన నిర్మాణం జరుగుతోంది. దీంతో తరగతి గదుల సమస్య కూడా తీరనుంది. దీనికి తోడు వైఎస్సార్ సీపీ నాయకులు, పూర్వ విద్యార్థుల చేయూతతో ఆట స్థలం కూడా అందంగా రూపుదిద్దుకుంటోంది. ఇరికెదిండ్ల లాజర్, చిరుమామిళ్ల శ్రీకాంత్ 60 ట్రక్కుల ఎర్రమట్టిని తోలించారు. పూర్వ విద్యార్థులు కూడా చేయూతనిచ్చి మట్టిని చదును చేయించారు. పాఠశాల పీడీ రత్తయ్య వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కోర్టులను తీర్చిదిద్దుతున్నారు.



సౌకర్యవంతమైన తరగతి గదిలో పాఠాలు వింటున్న విద్యార్థులు

ఇప్పుడు అంతా బాగుంది..



ఒకప్పుడు పాఠశాలకు ప్రహరీ లేక గేదెలు, పందులు ఆవరణలో సంచరించేవి. కింద కూర్చుని పాఠాలు వినాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు చాలా బాగుంది. అన్ని వసతులు కల్పించారు. ఆటస్థలం కూడా మంచిగా సిద్ధం చేస్తున్నారు.

– మక్కెన శైలజ, విద్యార్థిని, పదో తరగతి.

ప్రభుత్వ చేయూత అపూర్వం

గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశాయి. ప్రస్తుత ప్రభుత్వం రూపాయి ఖర్చులేకుండా సకల సౌకర్యాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునేందుకు కృషి చేస్తోంది. అమ్మ ఒడి ద్వారా ఏడాదికి రూ.15 వేలు ఇస్తూ..ఎంతో చేయూతనందిస్తోంది.

– ఇరికెదిండ్ల లాజర్, చిరుమామిళ్ల శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు



పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మూడేళ్ల క్రితం 280 మంది ఉంటే... ప్రస్తుతం ఆ సంఖ్య 355కు చేరింది. తరగతి గదుల్లో బల్లలు, ఇతర మౌలిక సదుపాయలను ప్రభుత్వం సమకూర్చింది. సురక్షిత తాగునీరు అందిస్తున్నాం. పెరిగిన విద్యార్థులకు తరగతి గదుల కోసం మరో భవనం కూడా నిర్మాణం పూర్తి కావస్తోంది. బంగారు తల్లి కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

– విజయ లలిత, హెచ్‌ఎం

రీ-సర్వే, సంక్షేమ పథకాలపై చైతన్య పరచాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ సుబ్బారావు

మాచర్ల : పట్టణంలోని భూ సర్వేను అన్ని వార్డుల్లో విజయవంతంగా పూర్తయ్యేలా మెప్మా సిబ్బంది సహాయ సహకారాలు అందించి, ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని మేనేజర్ సుబ్బారావు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత సీఓలు, ఆర్పీలపై ఉందన్నారు. శనివారం మెప్మా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేనేజర్ సుబ్బారావు మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో సంక్షేమ పథకాలు మహిళల కోసం అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే భూముల రీ సర్వే జరిపి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి డ్వాక్రా మహిళ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారికి మేలు జరిగేలా పనిచేయాలని సూచించారు. పలు అంశాల పై ఆయన మాట్లాడి తీర్మానాలు చేయించారు. ఈ సమావేశంలో సీసీలు రాజశేఖర్, అంజలి, ఆయా వార్డుల ఆర్పీలు పాల్గొన్నారు.

నేడు కృత్రిమ కాళ్లు పంపిణీ

మాచర్ల: చేతన ఫౌండేషన్ చేయూతతో పట్టణంలోని వాసవి క్లబ్ ద్వారా 100 మందికి పైగా దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందించనున్నట్లు అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు శనివారం తెలిపారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆదివారం వాటిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. చేతన ఫౌండేషన్, కేసీపీ సంస్థ తమకు అందించిన సహాయ సహకారాలకు వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వందిరి నరసింహారావు, జాయింట్ సెక్రటరీ బచ్చు రాజ్‌కుమార్, చుండూరు సత్యనారాయణ, నెరేళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.

రేపు జగనన్న సురక్ష వైద్య శిబిరం

పిడుగురాళ్ల: పట్టణంలోని సంజీవరెడ్డి నగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఆదివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ సచివాలయం సంజీవరెడ్డి నగర్ 2 పరిధిలోని పార్కు స్కూల్‌లో జగనన్న సురక్ష మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు.

సామాజిక తనిఖీ బృందాలకు సహకరించాలి

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో 2023–24 సంవత్సరంలో జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పరిశీలనకు వచ్చే సమాజిక తనిఖీ బృందాలకు క్షేత్ర స్థాయి సిబ్బంది సహకరించాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 28 నుంచి నవంబర్ 3 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలస్థాయి సమాజిక తనిఖీ సభ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సమాజిక తనిఖీ బృందాలకు సహకరించని వారిపై చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాంతిరెడ్డి నర్సిరెడ్డి, పీఆర్‌డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యుస్ ఏఈ కొత్త నరేంద్రారెడ్డి, ఏపీవో జయచంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

దుర్గి: మండల పరిధిలోని మొత్తం 49 పోలింగ్ బూత్‌లలో 42,939 ఓటర్ల ముసాయిదా జాబితాను తహసీల్దార్ జి.రమేష్ కుమార్ శనివారం విడుదల చేశారు. పురుషులు 21,254, మహిళలు 21,678, థర్డ్ జెండర్ 7గురు ఉన్నట్లు తెలిపారు. నేటి నుంచి డిసెంబర్ 9వ తేదీలోపు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలుపవచ్చన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓట్ల నమోదు, ఫారం–7 ద్వారా తొలగింపునకు, ఫారం 8 ద్వారా పోలింగ్ స్టేషన్ నుంచి మరో పోలింగ్ స్టేషన్ బదిలీ చేసుకోవచ్చని తెలిపారు.

ఓటర్ జాబితాను తనిఖీ చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ జి.సుజాత

చిలకలూరిపేటటౌన్: ఓటరు నమోదులో మార్పులు, చేర్పులు, తొలగింపులు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చిలకలూరిపేట మండల తహసీల్దార్ జి.సుజాత చెప్పారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ జరిగిందని, ఇందుకు సంబంధించి బూత్‌స్థాయి అధికారులు ఓటర్ జాబితాను తనిఖీ చేయాలని సూచించారు. ఏమైనా ఇంటి నంబర్ సున్నా ఉంటే వాటిని గుర్తించి సవరించటానికి ఫాం -8 దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఒకే ఇంటి నంబర్‌తో 10 అంతకంటే ఎక్కువ ఓటర్లు ఉంటే ఫాం-8 లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తొలగింపులు, మార్పులకు సంబంధించిన దరఖాస్తులు డిసెంబర్ 26 తేదీ లోపు విచారణ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జనవరి 5, 2024 న ఓటర్ల తుది జాబితా ప్రచురించటం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.రవి కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పాఛవలిబాబా దర్గా ఉరుసు

యడ్లపాడు: మండలంలోని కొండవీడు గ్రామం కొండవీడు కొండపైన మెట్ల మార్గంలో వేంచేసి హజరత్ సయ్యద్ పీర్ పాఛవలి బాబా ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్గాను చేరుకుని బాబావారిని దర్శించుకున్నారు. ముజావర్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అనంతరం బాబావారి గంధమహోత్సవం ప్రత్యేక అలంకరణలో ఉన్న అశ్వంపై ఊరేగింపు బయలుదేరింది. కోట, కొండవీడు గ్రామాల్లో పర్యటించి శనివారం తెల్లవారు జామున దర్గాకు చేరుకుంది. ముజావర్లు, కమిటీ సభ్యులు బాబావారికి దీపారాధన (ఫాతెహా) చేసి గంథం, ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు మద్దినగర్ షేక్ బాజీ, షేక్ ఖాజ(బాజీషహీద్ బ్యాటరీవర్క్స్), అలాం అమానుల్లా, అబ్దుల్ దావత్, అబ్బుతాలిక్, బాష ఉరుసు కార్యక్రమ వివరాలను తెలిపారు.

లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

- ఆరుగురిపై కేసులు నమోదు
- అపరాధ రుసుం వసూలు



ఓ ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు షాలేమ్‌రాజు, శివశంకర్

నాదెండ్ల: మండలంలోని పలు వ్యాపార దుకాణాల్లో లీగల్‌మెట్రాలజీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండలంలోని నాదెండ్ల, గణపవరంతో పాటూ మరికొన్ని గ్రామాల్లోని పురుగుమందులు, ఎరువుల దుకాణాలు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల్లో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించి ముగ్గురు దుకాణదారులపై కేసులు నమోదు చేశారు. ఒక కిరాణా దుకాణంలో కాటాలో వ్యత్యాసాలున్నట్లు గుర్తించారు. మరో ఎలక్ట్రికల్ దుకాణంలో వస్తువులపై డిక్లరేషన్ లేదని కేసు నమోదు చేశారు. గుంటూరు డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ అధికారి టి షాలేమ్‌రాజు, నరసరావుపేట లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ తనిఖీల్లో పాల్గొన్నారు. కేసులు నమోదుతో పాటూ అపరాధ రుసుము వసూలు చేశారు. సాధారణ కాటా లున్న వారు ప్రతి ఏడాది కాటాలను రెన్యువల్ చేయించుకోవాలని, ఎలక్ట్రానిక్ కాటాలున్న యజమానులు రెండేళ్లకోసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. నిత్యావసరాలు, ఎరువులు, పురుగుమందులను అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆల్ ఇండియా తైక్వాండో పోటీలకు ముప్పాళ్ల విద్యార్థి



వై.రవీంద్రరెడ్డి

ఈపూరు: మండలంలోని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన బీపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వై. రవీంద్రరెడ్డి 87 ప్లస్ కేటగిరిలో ఎస్‌జేపీజేటీ యూనివర్సిటీ రాజస్థాన్‌లో నవంబరు 2వతేదీ నుంచి జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల ఆల్ ఇండి యా తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు తెలిపారు. చీరాలలో ఈ నెల 27వ తేదీన జరిగిన అంతర్ కళాశాలలో టేక్వాండో పోటీల్లో ప్రతిభ కనపరిచి అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరి రావు, అధ్యాపకులు బలరాంనాయక్, సురేష్, దాసులు అభినందించారు.

జాబితాను రైతులు సరిచూసుకోవాలి



వినుకొండ(నూజెండ్ల) : మండలంలోని అన్ని ఆర్‌బీకేలలో సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని ఏవో షేక్ సుగుణా బేగం తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్లలోని ఆర్‌బీకే కేంద్రంలో ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను ఆమె నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ముసాయిదా జాబితాలోని రైతుల వివరాలను ఆర్‌బీకే సిబ్బంది చదివి వినిపిస్తారన్నారు. రైతులు ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఏమైనా ఉంటే సవరణ కోసం ఆర్‌బీకే కేంద్రాల్లోని వీఏఏ, వీహెచ్‌ఏ, వీఎస్‌ఏలను సంప్రదించి అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ఇదే ఆఖరి అవకాశమని, తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు ఉండవని పేర్కొన్నారు. రైతులు కార్యక్రమంలో ఏఈవో ఎల్. ఎలీషా, వీఏఏ జి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

అలజడి సృష్టించాలనే ఆలోచనతోనే హత్య

- నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎమ్మెల్సీలు జంగా, కల్పలత
- వైఎస్సార్ సీపీ కార్యకర్త కృష్ణారెడ్డి కుటుంబానికి పరామర్శ



విలేకరులతో ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎమ్మెల్సీలు జంగా, కల్పలత

గురజాల : గ్రామాల్లో అలజడి సృష్టించాలనే ఆలోచనతోనే టీడీపీ నాయకులు హత్య చేశారని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత అన్నారు. జంగమహేశ్వరపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త కూనిరెడ్డి కృష్ణారెడ్డిని టీడీపీ కార్యకర్తలు అతి దారుణంగా కత్తులు, కొడవళ్లతో నరికి, హత్య చేసిన ఘటన విధితమే. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను శనివారం వారు పరామర్శించారు. మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. నారా లోకేష్ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎవరిపై ఎక్కువ కేసులు ఉంటాయో వారికి మంచి పదవులు అందించడం జరుగుతుందని మాట్లాడటం సరైనది కాదని హితవు పలికారు. హత్య చేసిన వారిని, హత్యకు ప్రేరేపించిన వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హస్తం ఉన్నా వదిలిపెట్టమన్నారు. ప్రశాంత పల్లెల్లో ఈ విధంగా అలజడులు సృష్టించి, ప్రజలను భయాందోళనకు గురిచేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ముందుగా కృష్ణారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వై ఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ , నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైఎస్ చైర్మన్ షేక్ బడేజానీ, మండల కన్వీనర్ ఎస్.గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, వి.అమరారెడ్డి, బి.ఇష్టకామిరెడ్డి, వేలమూరి సైదారెడ్డి, షేక్ నాగులుమీరా, షేక్ నాసర్ సైదా, కె. గిరిబాబు ఉన్నారు.

వాల్మీకి మహర్షి భావితరాలకు ఆదర్శం



వాల్మీకి మహర్షి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మాచర్ల రూరల్: రామయణాన్ని సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి భావితరాలకు ఆదర్శమని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య అన్నారు. శనివారం రాయవరం గ్రామంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో వాల్మీకి, బోయ కుటుంబాలు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. ఎన్నడూ లేని విధంగా ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లుగా అవకాశాలు కల్పించినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాల్మీకి బోయ సంఘ నాయకులు మేకల కొండలు, మేకల శ్రీనివాసరావు, సిద్దయ్య, బాలస్వామి, నాగరాజు, వెంకట్రామయ్య, నారసయ్య, ఆవుల ప్రకాశరావు, చొప్పవరపు శ్రీను, నాసరయ్య, లింగయ్య, ఎం గోపి, తుపాకుల కొండ, హరికృష్ణ, శేషు, వాసు, రాజా ఉన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

మాచవరం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామాయణాన్ని భారతావనికి అందించిన ఆదికవి వాల్మీకి అని కొనియాడారు. ఎంపీడీఓ యు.బి. వరప్రసాద్, తహసీల్దారు ప్రసాద్, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీలు చింతపల్లి జానీబేగం , పెద సైదా, సీహెచ్ గురవయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి స్నేహహస్తాలు చేయూత



విద్యార్థికి నగదు చెక్కు అందజేస్తున్న శౌర్రెడ్డి

అచ్చంపేట: నిరుపేద కుటుంబానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థికి స్నేహహస్తాలు ఫౌండేషన్ ప్రతినిధులు చేయూతనందించారు. శనివారం చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మా శౌర్రెడ్డి చేతుల మీదుగా అచ్చంపేటలో రూ.20వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ కో-ఆర్డినేటర్ తాయి కరిముల్లాబాబు మాట్లాడుతూ అచ్చంపేటకు చెందిన అచ్చి పిచ్చయ్య అనే విద్యార్థి ప్రతిభతో గుంటూరు ఆర్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫ్రీ సీటు సాధించి మూడేళ్లుగా మంచి మార్కులు సాధిస్తున్నాడని చెప్పారు. మొదటి రెండు సంవత్సరాలు హాస్టల్ ఫీజును తమ సంస్థ ద్వారా చెల్లించామని, గతేడాది ప్రాజెక్టు వర్కర్‌కు అవసరమైన లాప్‌టాప్ ఇచ్చామన్నారు. ఈ ఏడాది చివరి సంవత్సరం కూడా హాస్టల్ ఫీజు నిమిత్తం రూ.20వేలు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుజేయాలి

ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ బాలనాగమ్మ

రొంపిచర్ల : మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందజేయాలని ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ఎండిఓ కె.మ్యాథ్యూబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామ వలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ఎండిఓ కె. మ్యాథ్యూబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకం క్రింద గ్రామాలలో సురక్ష వైద్యశిబిరములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.అంకారావు, ఆర్ఐ కె. సుబ్బారావు, పంచాయతీ రాజ్ ఎఈ జగన్మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంపై రైతుల హర్షం

నాదెండ్ల: వర్షాభావం కారణంగా పంటలు ఎండిపోతున్న తరుణంలో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం రైతుల్లో ఆనందాన్ని నింపింది. ఈ ఏడాది సరైన వర్షాలు లేక పత్తి, మిర్చి రైతులతో పాటూ ఇతర పంటలు సాగుచేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కురిసిన వర్షం రైతుల్లో ఆనందం నింపింది. అయితే ఈ వర్షం అన్ని గ్రామాల్లో కురవకపోవటం విశేషం. గణపవరంతో పాటూ చిలకలూరిపేట, మరి కొన్ని గ్రామాల్లో వర్షం కురిసింది. ప్రస్తుతం పత్తి, మిర్చి రైతులు వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు.

ఇరువురికి ఏడాది జైలు శిక్ష

చిలకలూరిపేటటౌన్: వ్యక్తిపై దాడి చేసి గాయపరిచన సంఘటనకు సంబంధించి ఇరువురు వ్యక్తులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.నరేంద్రరెడ్డి శుక్రవారం తీర్పు నిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని పాటిమీదకు చెందిన అందుగుల శ్రీకాంత్ ను పట్టణంలోని వడ్డెర పాలెంకు చెందిన దార్ల శ్రీకాంత్, కోడిరెక్క శేషయ్యలు గత సంవత్సరం డిసెంబర్ నెలలో సెల్‌ఫోన్ వివాదం కారణంగా దాడి చేశారు.ఈ విషయం పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నేరం రుజువు కావడంతో ఇరువురికి న్యాయమూర్తి శిక్ష విధించారు.